


అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
ఆదివారం 23 - 02 - 2025

# సైబర్ మోసాలపై జిల్లా ప్రజల్లో అవగాహన తీసుకురావడమే మా లక్ష్యం

## జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్

- ప్రజల్లో అవగాహన తేవడానికి ఆటోలకు పోస్టర్లు అతికింపు... ఈ ఆటోల ర్యాలీని ప్రారంభించిన జిల్లా ఎస్పీ
- సైబర్ సురక్ష ( మన భద్రత- మన బాధ్యత) లో భాగంగా వివిధ మార్గాల ద్వారా ప్రజల్ని అప్రమత్తం చేస్తున్న జిల్లా పోలీస్
- డిజిటల్ వాహనాల ద్వారా 90 వేల మందికి చేరువయ్యాం
- టాంటాం ఆటోల ద్వారా 450 గ్రామాలకు వెళ్లి ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాం
- కేబుల్ ప్రసారాలు, హోర్డింగులు ద్వారా సైబర్ నేరాలపై ప్రజల్లో చైతన్యం



అనంతపురం, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)
ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు అధికంగా చోటు చేసుకుంటున్న తరుణంలో జిల్లా ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకోకుండా అవగాహన తీసుకురావడమే మా లక్ష్యమని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ స్పష్టం చేశారు. "సైబర్ సురక్ష" (మన భద్రత- మన బాధ్యత) కార్యక్రమంలో భాగంగా పోస్టర్లు అతికించిన ఆటోల ర్యాలీని ఆయన శనివారం స్థానిక ఆర్ట్స్ కళాశాల ముందున్న మైదానంలో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. 200 పైగా ఆటోలు పాల్గొన్న ఈ ర్యాలీ నగరంలోని ప్రధాన రహదారులపై కొనసాగింది. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడారు. గత 10 రోజుల నుండీ సైబర్ సేఫ్ అనంతపురము కోసం "సైబర్ సురక్ష ( మన భద్రత- మన బాధ్యత)" కార్యక్రమాన్ని జిల్లాలో చేపట్టామన్నారు. నిరక్షరాస్యుల నుండీ ఉన్నత చదువులు చదివిన వారి వరకు సైబర్ నేరాల పట్ల అవగాహన చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమం ఆరంభం రోజు నుండీ 3 డిజిటల్ వాహనాలను రంగంలోకి దింపి సైబర్ నేరాలు నిరోధించడానికి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై విద్యార్థులు, ఉద్యోగులు... ఇలా అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తెస్తున్నామన్నారు. దీని వల్ల జిల్లాలో 90 వేల మంది ప్రజలకు చేరువయ్యామన్నారు. అంతేకాకుండా... జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధుల్లో టాంటాం ఆటోలను తిప్పి ఆడియో ద్వారా అవగాహన చేస్తున్నామని... ఇప్పటి వరకు 450 గ్రామాలు కవర్ చేయడం జరిగిందన్నారు. హోర్డింగులు, కేబుల్ ప్రసారాలు ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు.

అనంతపురంలో 40 హోర్డింగులు ఏర్పాటు... హోర్డింగుల ద్వారా ప్రజల్లో అవగాహనకు కృషి

పోలీస్ కాంప్లెక్స్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆర్టీసీ బస్టాండు, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, శ్రీకంఠం కూడలి, జెఎన్టీయు ఫస్ట్ స్టేజ్ , జెఎన్టీయు లోపల, జెఎన్టీయు అడ్మిన్ బిల్డింగ్, పాతవూరు ఫ్లవర్ మార్కెట్, ఆర్టీఓ ఆఫీస్, శారదానగర్ మిల్క్ డైరీ, రాప్తాడు జంక్షన్, ముసలమ్మకట్ట, తెలుగు తల్లి విగ్రహం కూడలి... ఇలా నగరంలోని 40 ప్రదేశాలలో హోర్డింగ్ లు ఏర్పాటు చేసి సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, దీనికోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచిస్తూ హోర్డింగులు నెలకొల్పారు.

ట్రాఫిక్ పోలీస్ అంబ్రెల్లాస్ కు స్టిక్కర్లు అతికించి అవగాహన....

అనంతపురం నగరంలో నిత్యం జన సమ్మర్దం కల్గిన కూడళ్లలో ఉంటున్న ట్రాఫిక్ పోలీస్ అంబ్రెల్లాస్ కు సైబర్ మోసాలపై అవగాహన చేస్తూ తయారు చేయించిన స్టిక్కర్లు అతికించి ప్రజల్ని అప్రమత్తం చేయడానికి నడుం బిగించారు. అనంతపురంలోని క్లాక్ టవర్ ఆపోజిట్, సప్తగిరి సర్కిల్ , నందిని హోటల్ ఆపోజిట్, ఆఫీసర్స్ క్లబ్ ఆపోజిట్, జడ్పీ ఆఫీస్, తెలుగు తల్లి కూడళి, విద్యుత్ నగర్ సర్కిల్, కలెక్టర్ ఆఫీస్, పాతవూరు ఫ్రూట్స్ మార్కెట్, ఎన్టీఆర్ మార్గ్, గుత్తి రోడ్డు, ఎన్టీఆర్ సర్కిల్, రాంనగర్ బ్రిడ్జి, రుద్రంపేట, బళ్లారి బైపాస్, కళ్యాణదుర్గం బైపాస్, ఆర్ట్స్ కళాశాల, సూర్యనగర్ సర్కిల్, శ్రీకంఠం సర్కిల్, తదితర ప్రాంతాలలో పోలీసులు సదరు స్టిక్కర్లు అతికించారు.

కేబుల్ ప్రసారాలలో సైబర్ మోసాలపై అవగాహన చేసేందుకు రూపొందించిన జిల్లా ఎస్పీ గారి వీడియో ద్వారా సందేశం..

జిల్లాలో గత కొన్ని సంవత్సరాల నుండి సాధారణ దొంగతనాల కంటే సైబర్ నేరాలు అధికంగా చోటు చేసుకుంటున్నాయి. సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త నేరమయ పద్ధతుల్లో ప్రజలను మోసగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల్ని అప్రమత్తం చేసేందుకు అనంతపురం జిల్లా పోలీసు కొన్ని సలహాలు సూచనలు చేస్తున్నారు. ప్రజలందరూ కూడా దీన్ని పాటించి ఆఫ్లైన్లో ఎలా అయితే జాగ్రత్తగా ఉంటామో ఆన్లైన్లో కూడా అంతకంటే అధికంగా జాగ్రత్తలు తీసుకోవాలి. డిజిటల్ అరెస్టుకు సంబంధించి పోలీస్ అధికారులు లేదా ఇతర ఏ డిపార్ట్మెంట్ అధికారులు అయినా గాని వీడియో కాల్ ద్వారా వాట్సాప్ కావచ్చు స్కైప్ కావచ్చు వివిధ వీడియో కాల్స్ మాధ్యమాలు ఉండొచ్చు సైబర్ డిజిటల్ అరెస్ట్ చేస్తున్నామని బెదిరించినప్పుడు భయపడాల్సిన అవసరం లేదు. దగ్గరున్న పోలీస్ స్టేషన్లో సంప్రదించండి. డిజిటల్ అరెస్ట్ అనేది ఏ చట్టంలో కూడా లేదని తెలుసుకోవాలి. స్టాక్ మార్కెట్లో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయి మా యాప్ ద్వారా ఇన్వెస్ట్మెంట్ చేసినట్లయితే మాకు ముందే ఏ స్టాక్ లో ఎంత ఎక్కువ రిటర్న్స్ వస్తాయని మాకు ముందే తెలుస్తుందని చెప్పి సామాజిక మాధ్యమాల ద్వారా వల వేసే దానికి ప్లాన్ వేస్తారు. వర్క్ ఫ్రం హోం లేదా పార్ట్ టైం జాబ్ ద్వారా వచ్చే ప్రకటనలను నమ్మవద్దండి.

ఈకార్యక్రమంలో అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సి.ఐ లు షేక్ జాకీర్, కనుమూరి సాయినాథ్, శ్రీకాంత్ యాదవ్, రఘుప్రసాద్, విద్యార్థులు, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

# మద్యం మత్తు లో జడ్పీటిసి అనుచరులు దళితులపై దాడి

- సర్వేనెంబర్ 27 లో భూ వివాదంపై ఇరు వర్గాల మధ్య ఘర్షణ
- జడ్పీటిసి హోదాతో చర్యలకు ఉపక్రమించడానికి వెనకంజ వేస్తున్న అధికారులు
- చిలికి చిలికి గాలివానగా భూ వివాదం
- దళితులు, కురుబల మధ్య పోరుగా చితికరించిన వైనం
- పొలం దున్నటానికి కురుబలు, అడ్డుకున్న దళితుల పై దాడి



కూడేరు, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కడదరకుంట గ్రామంలో సర్వేనెంబర్ 27 విస్తీర్ణం 10.99 ఎకరాల భూ వివాదం చిలికి చిలికి గాలివానగా మారింది. ఈ భూమి తనదేనని క్లాస్ వన్ కాంట్రాక్టర్ జడ్పీటిసి మామ తుప్పటి ఈశ్వరయ్య అక్రమంగా ఆన్లైన్ ఎక్కించుకున్నారని ఆ భూమిని మాకు ఇప్పించాలంటూ దళితులు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే దాంతో శనివారం రోజున కురుబలు పొలము దున్నడానికి ప్రయత్నిస్తున్న సమయంలో దళితులు అడ్డు పడడంతో జడ్పీటిసి అనుచరులు మద్యం మత్తులో ముగ్గురు దళితులను ఇద్దరూ మహిళ దళితులపై తీవ్రస్థాయిలో ఘర్షణకు (దాడి) కి పాల్పడడంతో ఆసుపత్రి పాలయ్యారు. దాంతో పోలీసులు మాత్రం ఏమి చేయాలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. పొలము అసలు యాజమానులు ఎవరని , విచారించడానికి అటు కురుబలను ఇటు దళితులను శనివారం రోజున తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు ఆదేశానుసారం విచారణ చేపట్టారు. మరోవైపు పొలంలో ఉన్న దళితుల కు రెవెన్యూ అధికారుల ఆదేశాలతో దళితులు పొలం నుండి వెను తిరిగి వస్తున్న సమయంలో అక్కడే పొలంలోనే దళితులపై దాడికి ప్రయత్నించి తీవ్రంగా కొట్టడంతో గాయాల పాలయ్యారు. ఈ నేపథ్యంలో తుప్పటి ఈశ్వరయ్య సూచన మేరకు ఆ గ్రామంలోని కొంతమంది కురుబలు వివాదాస్పద పొలంలోకి చేరుకున్నారు. ఆ విషయమై రెవెన్యూ అధికారులు పొలంలోకి ఎవరు వెళ్లకుండా ఆదేశించారు. రెండు కుటుంబాల సమస్యగా రెండు కుటుంబాల మధ్య నెలకొన్న వివాదం వివాదాస్పదంగా మారింది. కురుబలు ఇంటికొకరు రావడమే కారణంగా జడ్పీటిసి హోదాతో రాజకీయ రంగు పులవడంతో ఆ గ్రామంలో శాంతిభద్రతల సమస్య రేకెత్తుతోందని ఆందోళన నెలకొంది. మరోవైపు జడ్పీటిసి హోదా ఉండడంతో అధికారులు చర్యలు ఉపక్రమించడానికి వెనుకంజ వేస్తున్నట్లు సమాచారం, ఇటీవల జెడ్పీటిసి పార్టీని ఫిరాయించి ఆమె భర్త హరీష్ టిడిపిలోకి చేరారు. అయితే కురుబ సామాజిక వర్గం అంతా వైసిపి లో కొనసాగుతోంది. శనివారం రోజున జరిగిన సంఘటనతో రాజకీయ అండతో కురుబలంతా ఏకమై దండయాత్ర చేసి అనుకున్నంత పని చేశారు. కురుబలు కర్రల చేత పట్టి భూమి (పొలం) లోకి వెళ్లడంతో దళితుల అడ్డరావడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. జడ్పీటిసి అనుచరులు మద్యం మత్తులో దళితులపై దాడికి పాల్పడి అనుకున్నంత పని చేశారు. వివాదం సద్దుమణిగేటప్పటికీ సమస్య జటిలంగా మారి నివురు కప్పిన నిప్పులా పాకింది. అధికారులు సమస్యను తీవ్రంగా పరిగణించి దళితులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళితులు వాపోయారు.

# బల్ల ఫంక్షన్ హాల్లో మాన్యశ్రీ మందకృష్ణ ను కలిసిశుభాకాంక్షలు తెలిపిన దళితులు



శింగనమల, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)
మాన్యశ్రీ మందకృష్ణ. బల్ల ఫంక్షన్ హాల్లో కలిసి శుభాకాంక్షలు
సింగనమల మండల కేంద్రంలో డాక్టర్ అంబేద్కర్ బాబాసాహెబ్ పూలమాల వేసిన ఎమ్మార్పీఎస్ నాయకుడు చిన్న జలాలపురం ఓబులేసు ఆధ్వర్యంలో అంబేద్కర్ దగ్గర ర్యాలీతో ఆత్మ రామాలయం గుడి వరకు తప్పేట్లతో ర్యాలీ వచ్చినారు మండల వ్యాప్తంగా దళితులంటే చిన్నచూపు చూస్తున్నారు. ఈరోజు మా నాయకుడు వస్తున్నాడు అనంతపురంకి బయలుదేరుతున్నామని దళితులంతా ఒకటే అయినారు అలుపెరగని సామాజిక ఉద్యమాలు చేసినటువంటి మాన్యశ్రీ మంద కృష్ణ.కలవడం చాలా ఆనందంగా ఉన్నది అంటూ మందకృష్ణ ప్రశంసించడం జరిగినది. బడుగు బలహీన వర్గాలకు అండదండగా ఉంటూ నిరంతరం ఒక లక్ష్యం కోసం పోరాడిన ఏకైక వ్యక్తి పద్మశ్రీ గ్రహీత మాన్యశ్రీమంద కృష్ణ మందకృష్ణ ఒక కులానికి ఒక మతానికి ఒక వర్గానికి అంకితం కాకుండా రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్నటువంటి అన్ని కులాల వారికి అన్ని తరగతులు వారికి ఆదర్శంగా ఉంటూ అందరినీ కలుపుకుంటూ ముందుకు సాగుతున్నటువంటి మంద కృష్ణ సన్మానం చేయడం ఎంతో ఆనందంగా ఉన్నదంటూ.
కులమత బేధాలు లేకుండా అందరినీ గౌరవిస్తూ అందరినీ కలుపుకుంటూ ఇలాగే ముందుకు సాగుతున్నటువంటి మాన్యశ్రీ మందకృష్ణ.పద్మశ్రీ అవార్డును కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం గర్వించదగ్గ విషయమని.
అంటరానితనం కుల వివక్షత అస్పృశ్యత అధికంగా ఉన్నప్పుడు. 1994లో మేము మాదిగలము అని చెప్పుకునే కి కూడా పైపడేవారు వారి హక్కుల కోసం. ఎమ్మార్పీఎస్ కుల సంఘాన్ని ఏర్పాటు చేసి. తన సామాజిక వర్గాని కాకుండా మిగతా సామాజిక వర్గాలను కూడా చైతన్య పరుస్తూ. అన్ని సామాజిక వర్గాలకు సంబంధించిన సమాన వారి హక్కుల కోసమై. అనునిత్యం ఉద్యమాలు చేస్తూ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉన్నటువంటి. మాన్యశ్రీ మందకృష్ణ పద్మశ్రీ అవార్డును ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి. రాష్ట్ర ప్రభుత్వానికి. బలిజ సంఘం తరఫున ధన్యవాదాలు తెలియ చేస్తున్నాం. అదేవిధంగా మా టిడిపి అధినేత శ్రీ నారా చంద్రబాబునాయుడు.వర్గీకరణ అమలు చేసేందుకై కృషి చేసినటువంటి నారా చంద్రబాబు నాయుడుధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో చిన్న జలాపురం సాయి తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం మీద జిల్లా స్థాయి సమావేశం




అనంతపురం, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు శనివారం గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం మీద జిల్లా స్థాయి సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి గారి అధ్యక్షతన సమావేశ మందిరంలో జరిగింది ఈ కార్యక్రమంలో డా.ఈ. బి .దేవి గారు మాట్లాడుతూ..ముఖ్యంగా జిల్లాలో ఉన్న ప్రసార మాధ్యమాలు అయినటువంటి సినిమా థియేటర్ మరియు ఆకాశవాణి రేడియో దినసరి కార్యక్రమ ప్రసారాల్లో ఆయా కార్యక్రమాల విరామం మధ్యలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై తయారు చేయబడిన వీడియో మరియు ఆడియో క్లిప్పింగులను ప్రసారం చేసి ఆడపిల్లల విలువ ప్రజలకు తెలిపి తద్వారా జిల్లాలో లింగ నిష్పత్తిని మరియు ఆడపిల్లల పుట్టుకను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యుల సమక్షంలో వారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదేవిధంగా జిల్లాలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు వారి సమక్షంలో ప్రజలందరికీ మండల కేంద్రం పరిధిలో మరియు క్షేత్రస్థాయి నందు సిబ్బంది ద్వారా ఆడపిల్లల ప్రాముఖ్యతను తెలిపేలా కార్యక్రమాలు చేపట్టి ఆయా వివరాలను జిల్లా కార్యాలయానికి సకాలంలో పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర కమిటీ సభ్యులు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై తమ తమ విలువైన అభిప్రాయాలను సమావేశం నందు చర్చించి తగు సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ యుగంధర్, ఎన్ హెచ్ ఎం ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవి శంకర్, ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ ని సార్ బేగం, డాక్టర్ రవి కుమార్ ,డాక్టర్ దీప్తి, డెమో త్యాగరాజు, గురుస్వామి, ఆర్డిటి అధికారి డాక్టర్ హరిణి, వేణు, వెంకటేష్, కిరణ్, శ్రీకాంత్, లీగల్ అడ్వైజర్ ఆషారాణి పాల్గొన్నారు

# ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించండి,బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్



కూడేరు, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో కూడేరు మండలంలోని ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడానికి చొరవ చూపాలని జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ కూడేరు మండల తాసిల్దార్ ను శనివారం రోజున మర్యాదపూర్వకంగా కలిసినట్లు విలేకరులకు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ కూటిమి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను గురించి తెలిపారు, బిజెపి నాయకులు కార్యకర్తలు భూ సమస్యలపై గత ప్రభుత్వం నుండి కార్యకర్తలు సమస్యలు పరిష్కారాలు కాలేదని, ఎన్డీఏ కూటిమి ప్రభుత్వము ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు నెరవేర్చడానికి ఎంతో చొరవ చూపాలని మండల అధికారులను ఈ సందర్భంగా కోరినట్లు ఆయన విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పేరు నాగరాజు, కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు మలోబులు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వెంకటేష్ నాయక్, మోటార్ మెకానిక్ రాము, అరవకూర్ గంగన్న, సంజీవ నాయక్, ఓబులేసు గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెచ్ఎల్సీ కాల్వకు సాగునీరు విడుదల చేయాలని కోరిన ఆర్థిక మంత్రి



ఉరవకొండ, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)
హెచ్ ఎల్ సి కాలువలకు తుంగభద్ర డ్యామ్ సాగునీ-రును విడుదల చేయాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున ఆర్థిక శాఖ మంత్రి కేశవ్ శనివారం కోరారు. కాలువలకు సాగునీరు, తాగునీరు విడుదలకు బోర్డ్ అధికారులు నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. హెచ్ఎల్సీ కాల్వ కింద మిరప, మొక్కజొన్న, పత్తి తదితర పంటలు ఎండిపోవుతున్న తరుణంలో పంటలకు మేలు జరుగుతుందని రైతుల హర్షం వ్యక్తం

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయాన్ని సందర్శించిన జిల్లా అధికారులు



యాడికి, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయాన్ని జిల్లా మైనర్ ఇరిగేషన్ ఎస్ ఈ విశ్వనాథ్ రెడ్డి, ఈ ఈ రాము, జేఈఈ నూర్జహాన్ సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు స్వామివారికి ఆలయ అర్చకులు హరి స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాడికి మండల టిడిపి నాయకులు జిల్లా అధికారులను సన్మానించారు. కార్యక్రమంలో యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, తిరంపురం నీలకంఠ, దడియాల ఆది, కోడూరు నీలకంఠారెడ్డి, జానపాటి రాజు, మద్దాల సుబ్రహ్మణ్యం, పల్లాచితంబరి, రూపునేని రాజశేఖర్, మేస్త్రి చంద్ర, చిట్టెపురెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల పరిసరాలను శుభ్రం చేయించిన టిడిపి నాయకుడు



యాడికి, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)

యాడికి మండలము వేములపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చుట్టూ ఉన్న ముళ్ల పొదలను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రామచంద్రారెడ్డి తన సొంత ఖర్చులతో జెసిబి సహాయంతో ముళ్ళ పొదలను తొలగించారు. పాఠశాల చుట్టూ ఉన్న ముళ్ల పొదలు ఏపుగా పెరిగి విషపురుగులు వస్తే పాఠశాల విద్యార్థులకు ఇబ్బందిగా ఉంటుంది అన్న విషయాన్ని పాఠశాల ఉపాధ్యాయులు టిడిపి నాయకుడు రామచంద్రారెడ్డికి తెలియజేయగా వెంటనే స్పందించిన రామచంద్రారెడ్డి పాఠశాల పరిసరాలను శుభ్రం చేయించినందుకు ఉపాధ్యాయులు రవీంద్ర, లక్ష్మీనారాయణ రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గడ్డం బాలాజీ, స్థానిక నాలుగవ వార్డు సభ్యులు కుల్లాయి స్వామి తదితరులు పాల్గొన్నారు

## తడి, పొడి చెత్తను వేరుగా అందించాలి



యాడికి, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)

తడి, పొడి చెత్తను వేరు చేసి ప్రతి వీధిలోకి వచ్చే పంచాయతీ ట్రాక్టర్లకు ప్రజలు అందజేయాలని యాడికి సచివాలయ పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. శనివారం యాడికి మండల కేంద్రంలోని వైశ్య వీధిలో ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సచివాలయ పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ సిబ్బందితో కలిసి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా ప్రజలకు తడి, పొడి మరియు హానికరమైన చెత్తను ఎలా వేరు చేయాలో ప్రత్యక్షంగా చూపించారు. క్లాప్ మిత్ర పారిశుద్ధ కార్మికులు ప్రజల ఇంటిదగ్గర నుండే తడి పొడి చెత్తను తీసుకొని ఎస్ డబ్ల్యూ పి సి షెడ్డు కి తరలించి అక్కడ చెత్త నుండి సంపద సృష్టించే కార్యక్రమాలు చేపడతారని తెలిపారు, ఈ కార్యక్రమంలో సచివాలయ పంచాయతీ కార్యదర్శులు రామ్ సతీష్, శోభారాణి, గురు రమేష్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది రహమతుల్లా, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు

## ప్రపంచ ఆలోచన దినోత్సవం



కుడేరు ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)

కొర్రకోడుపాఠశాలలో సావిత్రిబాయి పూలే గైడ్స్ యూనిట్ విజయవంతంగా జరుపుకున్నారుస్కౌట్ అండ్ గైడ్ వ్యవస్థాపకులు బెడెన్ పావెల్ మరియు ఒలివ బేడెన్ పావెల్ జయంతి సందర్భంగా ఫిబ్రవరి 22థింకింగ్ డే దినోత్సవం లో భాగంగాసర్వ ధర్మ ప్రార్థన కార్యక్రమం జరుపబడినది. పా-ఠశాల ప్రధానోపాధ్యా యులు సి. గాయత్రి గారు విఘ్నేశ్వర ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించగా స్కౌట్ అండ్ గైడ్ ప్రార్థనా గీతాన్ని గైడ్ టీచర్ . విజయలక్ష్మి ,విద్యార్థులు ఉపాధ్యాయులు ఆలపించారు. క్రైస్తవ ప్రార్థన రబ్బగుండ్ల జ్యోతి చేయగా ముస్లిం నవాజ్ తెలుగు పండిట్ శ్రీ కాసింపీరా చే గావింప బడినది .శివ స్తోత్రాలు శ్రీ మల్లికార్జున రెడ్డి పి.డి సర్వ మత ప్రార్థన ముగిసినది.

శ్రీ బెడెన్ పావెల్ శ్రీమతి ఒలియో బిడెన్ పోవే చిత్రాలకు పూలమాలవేసి నివాళులర్పించడం

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆవిర్భావము గురించి థింకింగ్ డే యొక్క ప్రాధాన్యత గురించి గైడ్ ఉపాధ్యాయురాలు జి .విజయలక్ష్మివివరించడం జరిగినది.

వందన సమర్పణతో కార్యక్రమం ముగింపు. (ప్రవేశ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఇన్వెచర్ కార్యక్రమం నిర్వహించడం. జనవరి నెల నుండి గుడ్ టర్న్ మరియు సర్వీస్ చేసిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం జరిగినది అనంతరం విద్యార్థులందరికీ స్వీట్ వీట్ రోల్స్ పంపిణీ జరిగినది. కార్యక్రమం లో పి. చంద్రమౌళీశ్వర డి.శ్రీనివాసులు వి.అనురాధ ఎ.తిరుపాలమ్మ, ఎ .తిప్పన్న పాల్గొ ని జయప్రదం చేశారు

# డెంగ్యూ వ్యాధి రాకుండా నివారణ చర్యలు

ఉరవకొండ, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)

అప్రమత్తతతో ప్రాణాంతక డెంగీ వ్యాధి నివారణ చేయవచ్చునని ఉరవకొండ మండల ఎంపీడీవో బీవీ రవిప్రసాద్ ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి మేజర్ గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గౌస్ సాహెబ్ తెలిపారు శనివారం నాడు వారు పట్టణంలో పలు ప్రాంతాల్లో డెంగ్యూ వ్యాధి రాకుం డా నివారణ చర్యలు తీసుకోవడానికి తగిన జాగ్రత్తలు దోమల నివారణకు పారిశుద్ధ్య పర్యవేక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామ సచివాలయ సిబ్బంది వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సంయుక్తంగా పట్టణంలో పలు వార్డులలో క్షేత్ర స్థాయిలో సీజనల్ వ్యాధుల పైన అవగాహన కల్పించారు వారానికి ఒకసారి నీటి పాత్రలను తొట్టెలను ప్రజలు ఆరబెట్టి శు భ్రపరుచుకునే విధంగా వారికి వార్డులలో అవగాహన కల్పించారు దోమ జీవిత కాలం 14 రోజులని దోమ పుట్టి పెద్ద దోమగా మారడానికి 7 రోజుల సమయం పడుతుందని అందుకోసమే ప్రతి శుక్రవారం అందరికీ పవిత్రమైన దినము రోజున ఫ్రైడే డ్రై డే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని



వారు పేర్కొన్నారు వారు పట్టణంలో పర్యటిస్తూ డెంగ్యూ జ్వరం సర్వసాధారణమైన వైరల్ జ్వరం మాత్రమేనని ఎవరు భయపడవలసిన అవసరం లేదని డెంగ్యూ జ్వరం పై అపోహలు వీడండి అంటూ విస్తృత ప్రచారాన్ని మైకు ద్వారా పట్టణంలో వారు నిర్వహించారు పట్టణంలోని 20 వార్డులలో శుక్ర శనివారం రెండు రోజులు పలుచోట్ల మురికి కాలువలలో పూడికను గ్రామపంచాయతీ స్వీపర్ల చేత తొలగింపజేశారు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రజలు రోగాల బారిన పడకుండా ఉంటారని వారు పలు కాలనీలలో ఉరవకొండలో పర్యటిస్తూ హితబోధ చేశారు

## కళ్యాణదుర్గం ఎమ్మెల్యే గౌ.శ్రీ అమిలినేని సురేంద్రబాబు గారిని కలిసిన అనంతపురం జిల్లా వాల్మీకి బోయ సంఘం నేతలు

కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)

శనివారం ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌ.శ్రీ అమిలినేని సురేంద్ర బాబు ని కలసి జిల్లాలో మరియు రాష్ట్రంలో వాల్మీకులు ఎదుర్కొంటున్న సమస్యల గూర్చి తెలియపరచి అదే విధంగా రానున్న అసెంబ్లీ సమావేశాల్లో వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ అంశం మీద అసెంబ్లీలో తమ గళం వినిపించాల్సిందిగా గౌరవ ఎమ్మెల్యే గారిని కోరడం జరిగింది, కాగా ఎంఎల్ఏ గారు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో కచ్చితంగా వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ పై అసెంబ్లీలో తమ గళం వినిపిస్తామని అంతేకాకుండా దశాబ్దాల తరబడి ఉన్న ఈ సమస్య గూర్చి మరొక్కసారి గౌరవ సీఎం గారి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు మాధవయ్య గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణి రవి గారు, యూత్ వింగ్ జిల్లా



వర్కింగ్ ప్రెసిడెంట్ క్రాంతి కుమార్ గారు, యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ మదిగుబ్బ పోతన్న, జిల్లా ప్రొఫెషనల్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, జిల్లా సెక్రెటరీ దాసరి చలపతి, జిల్లా సెక్రటరీ ఆమిదాల తిప్పయ్య, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్, నగర ప్రదాన కార్యదర్శి ముత్యాలు, బుక్కరాయసముద్రం మండల అధ్యక్షుడు ఆదినారాయణ, రుద్రంపేట గ్రామ కార్యదర్శి పెద్దన్న,వాల్మీకి నాయకులు గోపాలు,ఆది తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్రలో భాగంగా చెత్త సేకరణ

కూడేరు, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని ఇంటి పరిసర ప్రాంతాలలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని పారిశుద్ధ కార్మికులతో కలసి శనివారం రోజున ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీలో ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ ప్రారంభించాలని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ , శుక్రవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా పంచాయతీ అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా శని, ఆదివారాల్లో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల్లో అవగాహన కల్పించి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్త సేకరించాలని ఆదేశించారు. ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా కూడేరు మండలం నందు అన్ని గ్రామపంచాయతీల నందు పంచాయతీ



కార్యదర్శుల పర్యవేక్షణలో క్లాప్ మిత్ర లతో ఇంటి నుంచి చెత్త సేకరించి గ్రామంలోని ఎస్డబ్ల్యూపీసీ షెడ్లకు తరలించడం జరిగింది. అలాగే కూడేరు గ్రామపంచాయతీ నందు ఎంపీడీవో కుల్లాయి స్వామి , ఈవోఆర్డి రాధాకృష్ణ ప్రత్యక్షంగా పాల్గొని ప్రజలకు, షాపుల యజమానులకు, తోపుడు బండ్ల వారికి అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ఇంటి నుంచే తడి చెత్త ,పొడి చెత్త వేరుచేసి క్లాప్ మిత్రలకు అందించి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కలను సహకారం చేయాలన్నారు.

## బోలోరా వాహనం అదుపు తప్పి బోల్తా 11 మంది గిరిజన కూలీలకు గాయాలు..



శింగనమల, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)

గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామ సమీపంలోని హైవేపై కూలీలతో వెళ్తున్న బోలోరా నిన్నటి రోజున వాహనం అదుపు తప్పి బోల్తా పడటంతో 11 మంది కూలీలకు గాయాలు ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో కర్నూల్ కు తరలింపు..

సింగనమల నియోజికవర్గం నాగలగుండం తాండ గ్రామానికి చెందిన మహిళా కూలీలు పామిడి మండలంలో సపోట కాయలను కోయటానికి కూలిపనులకు వెళ్లి పని ముగించుకుని తిరిగి వస్తున్న సమయంలో ఘటన.గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామ సమీపంలో 44వ నంబర్ జాతీయ రహదారిపై బోలోరా వాహనం అదుపు తప్పి బోల్తా పడటంతో 11 మహిళా కూళీలు త్రీవగాయాలు.నంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## రవి కృప అక్షయ భారత్ గ్యాస్ ఆకస్మిక తనిఖీ సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్



కూడేరు, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని కూడేరు నందు రవి కృప అక్షయ భారత్ గ్యాస్ ఏజెన్సీ గ్యాస్ గోడౌను తనిఖీ నిర్వహించారు, ఇందులో భాగంగా కంజ్యూమర్స్ రాండంగా ఫోన్ ద్వారా ఎల్పిజి గ్యాస్ గురించి డెలివరీ బాయ్స్ ఎంత అమౌంట్ తీసుకుంటున్నారు కన్జ్యూమర్స్ ను సెల్ ఫోన్ల ద్వారా విచారణ చేయడం జరిగినది. అలాగేప్రభుత్వం నిర్ణయించిన రేటుకు గ్యాస్ లబ్ధిదారులకు అందజేయాలని ఈ సందర్భంగా గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు సూచించడం జరిగినది.

## ఎంఎస్పి సీనియర్ నాయకులు నిషార్ ను పరామర్శించిన మందకృష్ణ



కూడేరు, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)

ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు నిషార్ అహ్మద్ గత నెల రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని ఈరోజు మందకృష్ణ మాదిగ పరామర్శించి వారి కుటుంబానికి అండగ ఉంటామని తెలియజేస్తూ ఆ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన దృశ్యం ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ పెద్దన్న ఎమ్మార్పీఎస్ నాయకులు బి సి ఆర్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుబిడ్డలారా ఆలోచించండి, లైనింగ్ పనులు అడ్డుకోవడానికి సిద్ధం కావాలి

- హంద్రినివా కాలువ పరివాహక ప్రాంత రైతులు
- అంతా ముందుకు కదలి రండి లైనింగ్ లైనింగ్ పనులను ఆపుదాం మాజీ ఎమ్మెల్యే
- రాజకీయాలకు సంబంధం లేదు.గ్రామాల్లో రైతులందరూ కలిసికట్టుగా కదిలి రండి
- పది రోజుల పాటు కాలువ కింద ఉన్న గ్రామాల్లోని రైతులతో అవగాహన కల్పిస్తాం
- పార్టీలకు అతీతంగా కలిసివచ్చే ప్రతి ఒక్కరినీ కలుపుకొని విద్యమిస్తాం
- ఈరోజు మౌనం పాటిస్తే వచ్చే తరాలకు అన్యాయం చేసిన వారవుతాం
- ప్రజలారా మేల్కొనండి. కాంట్రాక్టర్లకు ఎవరూ సహకరించొద్దండి.
- లైనింగ్ పనులు చేస్తామంటే నేను ముందుండి అడ్డుకుంటాం..
- రాప్తాడు మాజి ఎమ్మెల్యే, వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ఆత్మకూరు, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం శింగంపల్లి, శింగంపల్లి తండా, కొత్తపల్లి, పంపనూరు, తలుపూరు, వడ్డుపల్లి గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడిన తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రైతు బిడ్డల్లారా ఆలోచించండి. కాలువలో అరడుగు మందంతో కాంక్రీట్ ప్లాస్టింగ్ చేస్తే ఒక చుక్కయినా నీరు భూమిలోకి ఇంకుతుందా?. లైనింగ్ పనులే జరిగితే హంద్రినివా కాలువ కింద ఉన్న భూముల రైతులందరూ రాబోయే రోజుల్లో పెనుప్రమాదాన్ని ఎదుర్కొనబోతున్నాం" అని రాప్తాడు మాజి ఎమ్మెల్యే, వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం ఆత్మకూరు మండలం సింగంపల్లి, సింగంపల్లి తండా, కొత్తపల్లి, పంపనూరు, తలుపూరు, వడ్డుపల్లి గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడారు.



శ్రీశైలం డ్యాంలో 80 టిఎంసిల నీళ్లున్నాయి. దాదాపు ఐదు నెలల పాటు హంద్రినివా కాలువ ద్వారా ఆ నీళ్లు జిల్లాకు వస్తాయి. ఆ నీటిని పంటలకు ఉపయోగించుకోకుండా ఇప్పుడే ఆపేసి పంటలు ఎండబెట్టి కాలువ కాంక్రిట్ లైనింగ్ పనులు చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. శ్రీశైలం డ్యాంలో నీళ్లు అయిపోయే దాకా కాలువ ద్వారా నీళ్లు విడచాలి. పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకురావాలి.

స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీత మినహా తక్కిన అన్ని రాజకీయ పార్టిల నాయకులు లైనింగ్ పనులను వ్యతిరేకిస్తున్నారు. జీడిపల్లి వరకు జరిగిన హంద్రినివా మొదటిదశ కాలువను వెడల్పు చేస్తున్నారు. అక్కడ దాకా కాలువను వెడల్పు చేసి జీడిపల్లి నుంచి లైనింగ్ చేయడమేంటనేది మన ప్రశ్న,కాంక్రీట్ లైనింగ్ అంటే ఏమిటో తెలుసా?... కాంక్రీట్ ప్లాస్టింగ్ చేయడమే లైనింగ్ అంటే. అరడుగు మందంతో కాంక్రీట్ ప్లాస్టింగ్ చేస్తే ఒక చుక్కయినా నీరు భూమిలోకి ఇంకుతుందా? అవకాశమే ఉండదు. భూమిలోకి నీళు దిగకపోతే కాలువకు ఇరువైపులా ఉన్న బోర్లన్నీ ఎండిపోతాయి. ప్రభుత్వమేమో కాంక్రీట్ చేసిన తర్వాత చెరువులకు నీళ్లు ఇస్తామంటున్నారు. చెరువులకు నీళ్లు ఇవ్వడం వల్ల చెరువుల కింద ఉన్న భూములు మాత్రమే సాగులోకి వస్తాయి. మరి కాలువ కింద ఉన్న భూముల పరిస్థితి ఏమిటి. మన రాప్తాడు నియోజకవర్గంలో 76 వేల ఎకరాల భూములు కాలువ కింద సాగు చేసుకునేలా దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హక్కు కల్పించారు. ఇందులో ఆత్మకూరు మండలంలోనే దాదాపు 18 వేల ఎకరాలు ఉంది.లైనింగ్ పనులు చేయడం ద్వారా పార్టీలకు అతీతంగా రైతులు నష్టపోతారు. ఇదే విషయాన్ని పలుమార్లు సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వానికి చెప్పాం. అయినా వినకుండా టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టేందుకు సిద్ధమయ్యారు.

రాజకీయానికి సంబంధం లేదు.అందరూ కలిసికట్టుగా రండి. పది రోజుల పాటు కాలువ కింద ఉన్న గ్రామాల్లోని రైతులతో మాట్లాడతాం. అప్పటికీ ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకుండా మొండిగా ముందుకు పోతేమాత్రం తప్పనిసరిగా అడ్డుకుందాం. జనంలోకి తీసుకెళ్లండి. ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయండి. కరపత్రాలు పంచండి. పార్టీలకు అతీతంగా కలిసివచ్చే ప్రతి ఒక్కరినీ కలుపుకొని ముందుకుపోదాం.ఈరోజు మౌనం పాటిస్తే వచ్చే తరాలకు అన్యాయం చేసిన వారవుతాం. ప్రజలారా మేల్కొనండి. కాంట్రాక్టర్లకు ఎవరూ సహకరించొద్దండి. పనులు చేస్తామంటే నేను ముందుండి అడ్డుకుంటా. ముందు నామీద కేసు పెడతారు. ఆ తర్వాతనే రైతుల మీద కేసులు పెడతారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తేలేదు. "కాలువ లైనింగ్ జరపకూడదు", "లైనింగ్ పనులను వ్యతిరేకిస్తాం", " పనులను అడ్డుకుంటాం" అంటూ నినాదాలు చేశారు

AP 4PG 23 02 2025 SUNDAY qxp_Layout 1 22-02-2025 09:23 PM Page 3



## కిడ్నీ బాధితున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



రామగిరి, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం కుంటిమద్ది గ్రామానికి చెందిన వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పర నరేష్ కిడ్నీ వ్యాధితో బాధపడుతు అనంతపురం నగరంలోని రాజీవ్ కాలనీ లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గం సమన్వయ కర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి . నరేష్ నివాసానికి వెళ్లి పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు.

## ఆంధ్రప్రదేశ్ ఎక్స్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు.జవహర్ బాబు



చిత్తూరు, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)
చిత్తూరు ఈరోజు ఆంధ్రప్రదేశ్ ఎక్స్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్, చిత్తూరు జిల్లా ఎన్నికలలో అధ్యక్షుడు.జవహర్ బాబు.ఉపాధ్యక్షుడ.వెంకట సుబ్బారెడ్డి..కోశాధికారి.కావీశ్వర్ నాయుడు.అసోసియేట్ ప్రెసిడెంట్స్వామినాథన్ మోసెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ.నర్స నాయుడు..ప్రెస్ సెక్రటరీఎం.రవి జాయింట్ సెక్రటరీ.వై.హరి కృష్ణ జనరల్ సెక్రటరీ.బి.జయశంకర్ గా ఎనికయ్యారు...

# జీవన ఉపాధికి పంచాయతీ గండి







ఉరవకొండ, ఫిబ్రవరి 22 (అనంత ప్రభ)
బ్రతుకు-బ్రతికించు అన్న సిద్ధాంతాన్ని నమ్ముకున్న ఓ వ్యక్తి జీవన ఉపాధికి ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ అధికారులు గండి కొట్టారు. దీంతో బాధితుడు వేలాది రూ-పాయలు నష్టాలు చెవి చూడాల్సి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే గడియార స్తంభం ప్రక్కన జగ్గా రమేష్ అనే వ్యక్తి ఉరవకొండ గవి మట సంస్థానం నుంచి స్థలాన్ని లీజుకు పొందాడు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒక మారు ఆయన రెన్యువల్ చేస్తున్నారు. తన లీజు స్థలంలో ఆయన ఎలాంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టలేదు. ఆ స్థలంలో రమేష్ కొన్ని కంటైనర్లు తెప్పించి తాను, ఇతరులు జీవనం సాగిస్తున్నారు. బంకుల ఏర్పాటు కోసం ఆయన తొలిత పంచాయతీ కార్యదర్శి ని ఆశ్రయించారు. ఏర్పాటు అనుమతి ఆలస్యం కావడంతో ఒకవైపు బాడుగలు స్థలాలకు చెల్లించలేక మరొకవైపు కొనుగోలు కంటైనర్లకు వెచ్చించిన నగదు మొత్తాల కు వడ్డీలు చెల్లించలేని పరిస్థితి దుస్థితి ఆయనది. కంటైనర్లు ఏర్పాటు చేసిన చాలా నెలలు తర్వాత ఫిబ్రవరి 22వ తేదీ శనివారం ఆఘమేఘాల పై ఏర్పాటు అనుమతులు లేవంటూ నానా వీరంగం సృష్టించారు. ఈ క్రమంలో ఉద్రిక్తల నడుమ కంటైనర్లను తొలగించడంతో జగ్గా రమేష్ కిజీవనోపాదికి భంగం కలుగగా ఆయనతో పాటు మరికొందరు జీవన ఉపాధికి గండి కొట్టినట్లు అయింది. ఏర్పాటు అనుమతులు లేని పక్షంలో ముందస్తు నోటీసులు అధికారులు ఇవ్వాలి. ఇవ్వకనే ఏకపక్షంగా పంచాయతీ అధికారులు హంగామా సృష్టించి జీవనోపాధికి భంగం కలిగించారు ఏర్పాటు అనుమతుల కోసం సదురు జగ్గా రమేష్ పంచాయతీ వారికి దరఖాస్తు చేసుకున్నారు దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో అప్పటికి ఎలాంటి అనుమతులు మంజూరు కాలేదు. పంచాయతీరాజ్ చట్టం మేరకు 30 రోజులు గడువు ముగిసిన వెంటనే ఏర్పాటుకు ఆటోమేటిగ్గా ఏర్పాటు అనుమతులు దరఖాస్తుదారునికి లభిస్తాయని చట్టం చెబుతుంది.

ఇది ఇలా ఉంటే అనంతపురం బళ్ళారి ప్రధాన రహదారి వెళ్లే కూడలి ప్రాంతంలో భవన నిర్మాణ అనుమతులు లేకున్నాప్పటికీ ధ్రువీకరణ పత్రాలు అడ్డగోలు అనుమతులు ఇచ్చారు. ఇది ఇలా ఉండగా అనంతపురం ప్రధాన హైవే మార్గంలో కొందరు పంచాయతీ రెవెన్యూ ప్రభుత్వ స్థలాల్లో అడ్డగోలుగా దుకాణ సముదాయాలు నిర్మించినా పట్టించుకోవటం లేదు అలాగే పంచాయతీ స్థలాన్ని కొత్త శ్రీనివాసులు లక్షలాది రూపాయలకుగుడ్ విల్ కు అమ్ముకున్నా పట్టించుకోవడం లేదు పంచాయతీ స్థలాలను అక్రమ నిర్మాణాలు స్థలాలు యాతేచ్ఛగా అమ్మకాలు జరిపినట్లు సాక్షాధారాలతో ప్రతిసారి జరిగిన సమావేశంలో అధికారులు దృష్టికి
తెస్తున్నప్పటికీ గాడిద ముందు హార్మోనియం వాయించిన చందంగా మారింది. ఇక పంచాయతీరాజ్ చట్టాన్ని పకడ్బందీగా అమలుపరచాల్సిన గ్రామ కార్యదర్శి అత్యంత విలువైన స్థలంలో రెండు ఖరీదైన భవనాలు నిర్మించి తాను ఒక దానిలో నివసిస్తూ మరొక దానిని బాడుగకు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారు. అధికారి మాటల్లో నిజాయితీ చేతల్లో అవినీతి కనిపిస్తుంది ఉరవకొండలో అక్రమ కట్టడాలు కోకొల్లలుగా ఉన్నాయి. అలాంటివాటి జోలికి పోకుండా కేవలం మటస్థలంలో ఏర్పాటు చేసుకున్న కంటైనర్ల ఏర్పాటుతో బ్రతుకు బ్రతికించు అన్న సిద్ధాంతానికి గండి కొట్టి రమేష్ ను నష్ట పరిచిన పంచాయతీ అధికారులు తీరు సర్వత్రా గర్హ నీయం.







## తలకాయ కూర వండడం రావడం లేదా? ఇలా అయితే సింపుల్




తలకాయ కూర మటన్ విభాగం కిందకే వస్తుంది. మేక, గొర్రెల తలలతోనే ఈ కూరను వండుతారు. అందుకే మటన్ తినడం వల్ల కలిగే లాభాలన్నీ ఈ కూర తిడనం వల్ల కలుగుతాయి. మటన్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి మహిళలు అధికంగా తింటే మంచిది. వీరికి రక్తహీనత సమస్య అధికంగా ఉంటుంది. ఈ మటన్లో బి విటమిన్లు అధికంగా లభిస్తాయి.గర్భిణులు మటన్ తినడం వల్ల పుట్టబోయే బిడ్డకు చాలా లాభాలు కలుగుతాయి. మటన్లో ఉండే పొటాషియం రక్తపోటు, గుండెజబ్బులు, కిడ్నీ సంబంధ వ్యాధులు రాకుండా కాపాడతాయి. ఇందులో ఉండే కాల్షియం దంతాలు, ఎముకల గట్టిదనానికి సహకరిస్తాయి. తలకాయ కూర సులువుగా ఎలా వండాలో చూడండి.

%కావాల్సిన పదార్థాలు
తలకాయ మాంసం - అరకిలో
ఉల్లిపాయ - ఒకటి
అల్లం వెల్లుల్లి పేస్టు - రెండు స్పూన్లు
కారం - ఒక స్పూను
పసుపు - ఒక స్పూను
గరం మసాలా - ఒక స్పూను
కొత్తమీరు తరుగు - నాలుగు స్పూనులు
ధనియాల పొడి - ఒక స్పూను
ఉప్పు - రుచికి సరిపడా
కొబ్బరి తురుము - ఒక స్పూను
మిరియాల పొడి - అరస్పూను
(కొబ్బరి తురుము మీకు నచ్చితే వేసుకోవచ్చు. వేయకపోయినా రుచి బాగానే ఉంటుంది)

తయారీలో ఇలా
1. తలకాయ కూరను బాగా కడిగి పెట్టుకోవాలి.
2. ఉల్లిపాయలు నిలువుగా సన్నగా తురమాలి. స్టవ్ పై కుక్కర్ పెట్టి అందులో నూనె వేయాలి.
3. నూనె వేడెక్కాక ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి.
4. అల్లం వెల్లుల్లి పేస్టు కూడా వేయించాలి. పసుపు, కారం కూడా కలపాలి.
5. అందులో తలకాయ కూర వేసి మూత పెట్టి రెండు విజిల్స్ వచ్చేదాకా ఉడికించాలి.
6. స్టవ్ మీద మరో కళాయి పెట్టి కుక్కర్లోని కూరను ఇందులోకి మార్చాలి.
7. ఉప్పు కూడా వేసి కాసేపు ఉడికించాలి.
8. ముక్క 90 శాతం ఉడికిపోయాక మిరియాల పొడి, ధనియాల పొడి, గరం మసాలా, కొబ్బరి తురుము వేసి ఉడికించాలి. అప్పటికే కూర బాగా ఉడికి మంచి వాసన వస్తుంది.
9. స్టవ్ కట్టేశాక పైన కొత్తిమీర చల్లి సర్వ్ చేయాలి. నాన్ వెజ్ ప్రియులెందరికీ తలకాయ కూరంటే ప్రాణం. ప్రత్యేకంగా వండుకుని తింటారు. ఇలా వండుకుని తింటే చాలా టేస్టీగా ఉంటుంది.

## బేకింగ్ సోడాతో ఇలా చేస్తే ఫర్నీచర్‌పై మరకలు పోతాయి



ప్రతి ఇంట్లోనూ ఫర్నీచర్ ఉంటాయి. సోఫా, మ్యాట్రెసెస్, చైర్స్ ఇలా చాలా రకాలు ఉంటాయి. వీటిని క్లీన్ చేసేందుకు చాలా టిప్స్ పాటించాలి. దీని వల్ల సోఫాలు చక్కగా క్లీన్ అవుతాయి. మరి అలా ఎఫెక్టివ్‌గా ఎలా దులపాలో ఇప్పుడు చూద్దాం.

ముందుగా మ్యాట్రెసెస్, సోఫా ఇంట్లోని సోఫాని ముందుగా దుమ్ముపోయేలా పొడి గుడ్డతో దులపండి. ఇంట్లో వాక్యూమ్ క్లీనర్ ఉంటే దానిని కూడా వాడొచ్చు.

దుమ్ము దులిపేటప్పుడు కేవలం ఫర్నీచర్ ముందుగానే కాకుండా, మూలలు, వెనకాల మొత్తంగా పూర్తిగా దులపండి.కొన్నింటికి పాకెట్స్ ఉంటాయి. వాటిని కూడా చక్కగా క్లీన్ చేయండి.

ఇప్పుడు గోరువెచ్చని నీటిలో కొద్దిగా వెనిగర్ వేసి అందులో క్లాత్‌ని ముంచి దానిని స్క్వీజ్ చేసి చక్కగా ఫర్నీచర్‌ని క్లీన్ చేయండి. దీని వల్ల ఫర్నీచర్ చక్కగా క్లీన్ అవుతాయి.
ఇత్తడి వస్తువులు కూడా..

ఇంట్లో ఇత్తడి వస్తువులు కూడా ఉంటాయి. ఇవి కూడా త్వరగా మసకబారిపోతాయి. వీటిని కూడా చక్కగా క్లీన్ చేసుకోవచ్చు. ఇందుకోసం అరకప్పు డిష్ వాష్, ఓ టీస్పూన్ ఉప్పు, కొద్దిగా పిండిని కలిపి వీటిపై చల్లి తెలిగ్గా క్లీన్ చేయొచ్చు. దీంతో వస్తువులు చక్కగా తెల్లగా మెరుస్తాయి.

ఉడ్ ఫర్నీచర్..

ఇక ఉడ్ ఫర్నీచర్‌ని తుడిచేందుకు పొడి వస్త్రాన్ని వాడండి. వీటిని మరింతగా మెరిసేలా చేయాలంటే వ్యాక్స్, పాలిష్ కూడా చేయొచ్చు.
వీటిమూలల్లో కర్పూరం, నాప్తలీన్ బాల్స్ వేయడం వల్ల అవి తేమని గ్రహించి పురుగు పట్టకుండా చూ-స్తాయి. కాబట్టి, రెగ్యులర్‌గా వీటిని చక్కగా ఇలా క్లీన్ చేసుకోవచ్చు.
అదే విధంగా, దుమ్ముని క్లీన్ చేయాలంటే డిష్ వాష్ తీసుకుని నీటిలో కలిపి అందులో సాఫ్ట్ క్లాత్‌ని ముంచి బయటికి తీసి పిండి తడి గుడ్డతో ఫర్నీచర్‌ని రుద్దాలి.
తర్వాత పొడిగుడ్డతో తుడిచి వీటిని చక్కగా తుడవండి.
ఇలా క్లీన్ అయిన ఫర్నీచర్‌ని పూర్తిగా ఆరబెట్టండి.

పాతపాలిష్‌ని తొలగించడం..

కొన్ని వస్తువులు పాత పాలిష్‌తో చూడ్డానికి అంత బాగుండవు. వీటిని క్లీన్ చేయాలంటే.. ముందుగా కొద్దిగా టీ బ్యాగ్స్ తీసుకుని వేడినీటిలో వేసి డికాషన్ చేయాలి. ఇది గోరువెచ్చగా అయ్యే వరకూ ఉంచి గుడ్డపై దీనిని పోస్తూ కొద్దికొద్దిగా తుడవాలి. టీ నుంచి వచ్చే టానిక్ యాసిడ్ వుడ్‌ని క్లీన్ చేస్తుంది.
మరకలు దూరమవ్వాలంటే..

## పైనాపిల్ హల్వా, ఇలా చిటికెలో చేసేయచ్చు



పైనాపిల్ పేస్ట్రీలు, కేకులు అంటే ఎంతో మందికి ఇష్టం. వాటి ఫ్లేవర్ మనసును లాగేస్తుంది. ఇంట్లోనే చాలా తక్కువ సమయంలో సులువుగా పైనాపిల్ హల్వాను చేసుకోవడం ఇక్కడ చెప్పాం. ఇది రుచితో పాటూ ఎంతో ఆరోగ్యాన్ని అందిస్తుంది. పిల్లలకు చాలా నచ్చేలా ఉంటుంది దీని టేస్ట్. ఎలా చేయాలో చదవండి మరి.

కావాల్సిన పదార్థాలు
పైనాపిల్ ముక్కలు - రెండు కప్పులు
పంచదార - 200 గ్రాములు
కోవా - అర కప్పు
నెయ్యి - రెండు స్పూనులు
యాలకుల పొడి - ఒక టీస్పూను
జీడిపప్పులు - నాలుగు
కిస్‌మిస్‌లు - ఎనిమిది

తయారీ ఇలా
1. పైనాపిల్ పండ్లను చిన్న ముక్కలుగా కోసుకోవాలి.
2. ముక్కలు పొడిపొడిగా ఉండేలా చూసుకోవాలి. నీళ్లు ఉండకూడదు.
3. స్టవ్ పై కళాయి పెట్టి నెయ్యి వేయాలి. అందులో పైనాపిల్ ముక్కలను వేసి వేయించాలి.
4. ముక్కలు కాస్త వేగి మెత్తగా అవుతాయి. ఆ సమయంలో పంచదార, కోవా ముద్ద కూడా వేసి బాగా కలపాలి.
5. యాలకుల పొడి, జీడిపప్పులు తురుములు కూడా వేసి బాగా కలపాలి.
6. అంతా దగ్గరగా ముద్దలా అయ్యేదాకా కలియబెట్టాలి. స్టవ్ చిన్న మంట మీద ఉండేలా చూసుకోవాలి. లేకుంటే మాడిపోయే ప్రమాదం ఉంది. చివరగా కిస్‌మిస్‌లు చల్లి స్టవ్ కట్టేయాలి. అంతే టేస్టీ పైనాపిల్ హల్వా రెడీ అయినట్టే. మీరు వండుతున్నప్పుడే మంచి సువాసన వస్తుంది హల్వా.
7. ఒక ప్లేటులో పైనాపిల్ హల్వాను వేసి ముక్కలుగా కోసుకోవాలి.

తింటే ఎన్ని ప్రయోజనాలో...
పైనాపిల్ పండు కొయ్యడం కష్టమని చాలా మంది కొనడానికే ఇష్టపడరు. కానీ దాని వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఈ పండు ఒక్కసారి మూడు ముక్కల దాకా తినగలరు. ఆ తరువాత కొంచెం నాలుక పూసినట్టు అవుతుంది. అదే ఇలా హల్వా చేసుకుంటే ఎంతైనా తినేయగలరు. ఈ పండులో 85 శాతం నీరే. చక్కెర 13 శాతమే ఉంటుంది. వీటిలో %ూ, దీ, జ% విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. దీని తినడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు కూడా కరుగుతాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పండుకు కాస్త తేనె రాసుకుని తింటే శక్తి పెరుగుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి అనాస చాలా మేలు చేస్తుంది. ఈ పండు రసం గొంతు నొప్పిని తగ్గిస్తుంది. దీనిలో ఉండే పోషకాలు చర్మాన్ని మెరిపిస్తాయి. కంటి చూపును మెరుగుపరచడంలో కూడా ఇవి ముందుంటాయి.

AP 4PG 23 02 2025 SUNDAY qxp_Layout 1 22-02-2025 09:23 PM Page 4



# చిక్కుల్లో సమంత ప్రాజెక్ట్.. కోట్ల రూపాయలు పక్కదారి!





స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం తన కెరీర్ పైనే ఫుల్ ఫోకస్ పెట్టిన విషయం తెలిసిందే. నాగచైతన్యతో విడిపోయిన తర్వాత పూర్తిగా ఫిల్మ్స్ పైనే దృష్టి సారించింది. కానీ అనుకోకుండా ఆమె ఆరోగ్యం దెబ్బతిని కాస్తా బ్రేక్ పడింది. మయోటైసిస్ వ్యాధితో సమంత దాదాపు రెండేళ్ల పాటు ఇబ్బంది పడింది. నరాల బలహీనత గల ఆ వ్యాధి కారణంగా ఏకంగా ఏడాది సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. ఆమె త్వరగా కోలుకోవాలని అభిమానులు, శ్రేయోభిలాషులు ఎంతగానో కోరుకున్నారు. అందరి ప్రార్థనల మేరకు సమంత కోలుకుంది. ఇక కొద్ది నెలల నుంచి మంచి తన ప్రాజెక్ట్స్ ల్లో బిజీగా కనిపిస్తోంది.

తెలుగు చివరిగా సమంత రెండేళ్ల కింద 'శాకుంతలం', 'ఖుషి' చిత్రాలతో తెలుగు ఆడియెన్స్ ను అలరించింది. ఆ తర్వాత నుంచి తెలుగులో ఒక్క సినిమాకు కూడా సైన్ చేయలేదు. రీసెంట్ 'మా ఇంటి బంగారం' చిత్రాన్ని ప్రకటించినా సాలిడ్ అప్డేట్ అయితే రాలేదు. దీంతో సామ్ బాలీవుడ్ లోనే ఫుల్ బిజీ అవుతోంది. 'ది ఫ్యామిలీ మెన్' సిరీస్ నుంచి అక్కడే సామ్ ఎక్కువగా సినిమాలపై ఆసక్తి చూపిస్తోంది. ఈ క్రమంలోనే అమెజాన్ ప్రైమ్ నిర్మించిన క్రేజీ సిరీస్ 'సిటాడెల్ : హనీ బన్నీ'తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. మొదటి సీజన్ హిట్ అవ్వడంతో రెండో సీజన్ కోసం ఆడియెన్స్ ఎదురుచూస్తున్నారు.

ఇదిలా ఉంటే... సామ్ చేతిలో ఉన్న ఓ ప్రాజెక్ట్ చిక్కుల్లో పడటం షాక్ కు గురిచేసింది. ఆమె నటిస్తున్న మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ 'రక్త్ : బ్రమండ్'. సమంత డ్రీమ్ ప్రాజెక్ట్ ఇది. ఈ సిరీస్ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. నెట్ ఫ్లిక్స్ లాంటి పెద్ద సంస్థ ఈ సిరీస్ ను నిర్మిస్తుండటం విశేషం. దర్శకుడు రహి అనిల్ బర్వే తెరకెక్కిస్తున్నారు. ఆదిత్య రాయ్ కపూర్, నటి వామికా గబ్బి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మొన్నటి వరకు ఈ సిరీస్ షూటింగ్ సాఫీగానే సాగింది. కానీ బడ్జెట్ లో దోపిడీ జరుగుతుందనే నెపంతో షూటింగ్ ను తాత్కాలికంగా నిలిపివేశారంట. కొంతమాత్రం షూటింగ్ కే సగానికిపైగా బడ్జెట్ ఖర్చై అవ్వడమే దానికి కారణమంటున్నారు.

రక్త్ : బ్రమండ్... నిర్మిస్తున్నవారిలో ఒక ప్రొడ్యూసర్ దుర్బుతితో కోట్ల రూపాయాలను పక్కదారి పట్టిస్తున్నారంట. టీమ్ ఆయన్ని విచారణ చేసి, ఆ తర్వాత షూటింగ్ మొదలు పెట్టనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఈ సిరీస్ కేవలం 26రోజులు మాత్రమే షూటింగ్ జరుపుకుంది. అంతలోనే కోట్ల రూపాయాల స్కామ్ అంటూ ప్రాజెక్ట్ కు బ్రేక్ పడిందని తెలుస్తోంది.

మరోవైపు సమంత రూత్ ప్రభు సోషల్ మీడియాలో తన ఫ్యాన్స్ కు నిత్యం అందుబాటులోనే ఉంటోంది. వరుసగా పోస్ట్ లు పెడుతూ వస్తోంది. వాటితోనూ సమంత రెండో పెళ్లికి సిద్ధమవుతుంది అంటూ పుకార్లు గుప్పుమంటున్నాయి. ఇటీవల నాగచైతన్య – శోభితా కలిసి ఎక్కువ కనిపించడం.. సమంత పెట్టిన పోస్టులు రిలేటెడ్ గా ఉన్నాయంటూ మొన్నటి వరకు సోషల్ మీడియాలో రచ్చ జరిగిన విషయం తెలిసిందే. ఇక సమంత మాత్రం ప్రస్తుతం తన ప్రాజెక్ట్స్ తోనే బిజీగా ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..


ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# రాజమౌళి ఆఫర్‌ను రిజెక్ట్ చేసిన స్టార్ హీరోయిన్.. ఆ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే కెరీర్ మరోలా





దర్శక ధీరుడు ఎస్. ఎస్. రాజమౌళి తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన ఘనుడు. ఒకప్పుడు తెలుగు సినిమాలు కేవలం సౌత్ వరకే పరిమితం అయ్యేవి. కానీ, రాజమౌళి ఎంట్రీతో తెలుగు సినిమా ఖ్యాతి ఏకంగా పాన్ వరల్డ్ వరకు చేరింది. రాజమౌళి డిక్షనరీలో 'ఫెయిల్యూర్' అనే పదమే లేదంటే అతిశయోక్తి కాదు. ఆయన డైరెక్షన్ లో ఒక్క సినిమాలోనైనా నటించాలని, స్టార్ హీరోయిన్ హీరోలు సైతం సంవత్సరాలకు అది వెయిట్ చేస్తూ ఉంటారు. అలాంటి దర్శక ధీరుడు రాజమౌళి ఒక క్రేజీ ఆఫర్ ఇస్తే .. ఓ స్టార్ హీరోయిన్ ఆఫర్ ను తిరస్కరించిందట. ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరు? ఆఫర్లు రిజెక్ట్ చేయడానికి గల కారణం ఏంటి?

దర్శక ధీరుడు రాజమౌళి.. ఆయన గురించి ఎంత చెప్పినా ఎంత మాట్లాడినా తక్కువే. ఆయన తెలుగు చలనచిత్ర ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారు. ఆయన స్టార్ హీరోలనే కాకుండా కమెడియన్లను, చివరికి 'ఈగ 'లాంటి యానిమేషన్ పాత్రలతో కూడా సక్సెస్ అందుకోగల ఘనుడు రాజమౌళి. ఆయన కెరీర్ వరుస హిట్లతో కొనసాగుతోంది. ఆయన దరక్షకత్వం వహించిన ఒక్క సినిమాలోనైనా నటించారని స్టార్ హీరోలు సైతం సంవత్సరాలకు వేచి ఉంటారు. ఆయనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సాధించారు. తన కెరీర్లో ఇప్పటివరకు ఫెయిల్యూర్ ఎరగని దర్శకుడుగా రికార్డు క్రియేట్ చేశారు.

ఆయన రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన మగధీర, బాహుబలి 1, బాహుబలి 2 సినిమాలు ఇలాంటి రికార్డులను క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. బాక్సాఫీస్ వద్ద ఆయన సినిమాలు కలెక్షన్ల సునామీని సృష్టించి నయా రికార్డులను క్రియేట్ చేశాయనడంతో ఎలాంటి అతిశయోక్తి లేదు. అలాంటి క్రేజీ అండ్ సక్సెస్ఫుల్ డైరెక్టర్ రాజమౌళి ఆఫర్ ఇస్తే ఓ స్టార్ హీరోయిన్ రిజెక్ట్ చేసిందట. ఆ హీరోయిన్ ఎవరో కాదు టాలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష. దక్షిణాది సినిమాలలో నటించిన ఈ అమ్మడు.. జక్కన్న ఆపరిస్తే రిజెక్ట్ చేసిందట.

వివరాల్లోకి వెళితే రాజమౌళి 2009లో మగధీర సినిమాతో ఫుల్ ఫామ్ లోకి వచ్చారు. అనంతరం 2010లో కమెడియన్ సునీల్ ను హీరోగా పెట్టి మర్యాద రామన్న అనే సినిమాను తెరకెక్కించారు. అయితే ఈ సినిమాలో హీరోయిన్గా ముందుగా స్టార్ హీరోయిన్ త్రిష ను హీరోయిన్ సెలెక్ట్ చేశారంట. ఆమని ఊహించుకొని కథను డిజైన్ చేయించారంట. కానీ జక్కన్న ఇచ్చిన ఆ క్రేజీ ఆఫర్ ను నటి త్రిష తిరస్కరించిందట. వాస్తవానికి ఆ ఆ సమయంలో త్రిష సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్గా రాణిస్తుంది. ఆ సమయంలో తాను కమెడియన్ పక్కన హీరోయిన్ గా నటిస్తే.. తన కెరీర్ కు అలాగే తన ఇమేజ్ డ్యామేజ్ అవుతుందని భావించిందట. ఈ మేరకు రాజమౌళి సినిమాను రిజెక్ట్ చేసిందట. దీంతో త్రిష ప్లేస్ లో సలోని హీరోయిన్ గా తీసుకున్నట్లు సమాచారం.

# ఛావా ఫస్ట్ రివ్యూ.. రష్మిక మందన్న ఫెర్ఫార్మెన్స్ ఎలా ఉందంటే?

నేషనల్ క్రష్ రష్మిక మందన్న, మోస్ట్ టాలెంటెడ్ హీరో వికీ కౌశల్ జంటగా రూపొందిన చిత్రం ఛావా. మరాఠా కింగ్ ఛత్రపతి సంభాజీ మహారాజ్ జీవితంలో జరిగిన కీలక సంఘటనల ఆధారంగా రూపొంది ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఫిబ్రవరి 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్నది. ఈ క్రమంలో ఈ సినిమాపై ప్రముఖ క్రిటిక్ తనదైన శైలిలో రివ్యూ అందించారు. ఈ సినిమాపై సినీ విమర్శకుడు విశ్లేషణ ఏందనే వివరాల్లోకి వెళితే..


ఛావా సినిమా విషయానికి వస్తే.. శివాజీ సాంత్ రచించిన మరాఠీ నవల ఛావా ఆధారంగా తెరకెక్కింది. ఈ సినిమాను దినేష్ విజన్ నిర్మాణ సారథ్యంలో మడోక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీకి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో ఛత్రపతి సంభాజీ మహారాజ్‌గా వికీ కౌశల్, మహారాణి యేసుభాయ్‌గా రష్మిక మందన్న, ఔరంగజేబ్‌గా అక్షయ్ కుమార్,అశుతోష్ రాణా, దివ్య దత్తా, డయాన పెంటీ తదితరులు నటిస్తున్నారు.

చారిత్రాత్మక నేపథ్యంగా రూపొందిన ఛావా సినిమాను అత్యంత భారీగా నిర్మించారు. భారీ సెట్స్, పురాతన కాలం క్యాస్ట్యూమ్స్‌ను డిజైన్ చేశారు. అలాగే టాప్ యాక్టర్లు, టెక్నిషియన్స్ పనిచేశారు. అలాగే దేశవ్యాప్తంగా ఈ సినిమాను క్రేజీగా ప్రమోట్ చేశారు. దాంతో ఈ సినిమా బడ్జెట్ భారీగా పెరిగిపోయింది. ఈ సినిమాను సుమారుగా 130 కోట్ల రూపాయలతో నిర్మించినట్టు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.

ఛావా చిత్రాన్ని దుబాయ్‌కు చెందిన క్రిటిక్ ఉమేర్ సంధూ సెన్సార్ ప్రీమియర్‌ను చూసి తన రివ్యూను అందించారు. రష్మిక నటించిన ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు అని షాకింగ్ కామెంట్ చేశాడు. ఈ మూవీ చాలా లౌడ్‌గా, ఇరిటేటింగ్‌గా ఉంది అని కామెంట్ చేశాడు. ఇంకా ఈ సినిమా అంతగా ఆకట్టుకొనేలా ఉండదనే విధంగా ట్వీట్లు చేస్తున్నాడు.

ఛావా సినిమాలో వికీ కౌశల్ పెర్ఫార్మెన్స్ డిజాస్టర్. రాజుల వేషంతో బాగా కనిపించడం లేదు. రష్మిక మందన్న ఈ సినిమాకు స్పెషల్ ఎట్రాక్షన్. హిస్టారికల్ స్క్రిప్టులో బూతులు కూడా ఎక్కువగానే ఉన్నాయి. చరిత్రను వక్రీకరించి సినిమాను రూపొందించారు. ఓవరాల్‌గా ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు. వీఎఫ్ఎక్స్ వర్క్ నాసిరకంగా ఉంది అంటూ ఉమేర్ సంధూ తనదైన శైలిలో తన రివ్యూను పోస్టు చేశారు.

అయితే ఉమేర్ సంధూ ఇచ్చే రివ్యూలు అంచనాలకు దూరంగా ఉంటాయి. ఎక్కువగా కొందరిని టార్గెట్ చేసి రివ్యూ ఇస్తారనే వాదన సోషల్ మీడియాలో ఉంది. ఈ క్రమంలో ఛావాపై ఆయన ఇచ్చిన రివ్యూను జాగ్రత్తగా పరిశీలస్తున్నారు. ఈ మూవీ ఎలా ఉంటుందనేది సినిమా రిలీజ్ తర్వాతే తెలుస్తుంది. థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ ఉన్న సినిమా అనే ఫీలింగ్‌ను ట్రైలర్లు, ప్రమోషనల్ కాంటెంట్ ద్వారా స్పష్టమైంది.






PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com